క్లుప్తంగా

నేడు మండల సమావేశం

కిర్లంపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ తోట రవి సోమవారం తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. మండలంలోని అభివృద్ధి పనులపై చర్చించనున్నట్టు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

గండేపల్లి: మండలంలోని తాళ్లూరులో వేంచేసిన రామలింగేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం పండితులు స్వామివారికి పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

దళితులకు భూమి పంచాలంటూ ర్యాలీ



ఏలేశ్వరంలో ర్యాలీ చేస్తున్న లిబరేషన్ శ్రేణులు

ఏలేశ్వరం: బినామీ పేర్లతో భూస్వాముల వద్ద ఉన్న భూములను దళితులకు పంచాలని కోరుతూ పట్టణంలో సోమవారం సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు ఆధ్వర్యంలో స్థానిక బాలాజీచౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ మండలంలోని భూస్వాముల వద్ద బినామీ పేర్లతో అక్రమంగా భూములు ఉన్నాయన్నారు. భద్రవరం గ్రామంలో 30 ఏళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న భూమిని ఒక్కొక్కరికి 30 సెంట్లు చొప్పున పంచాలన్నారు. భూస్వాముల వద్ద అక్రమంగా ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బర్రె నూకరాజు, చెక్కా రాజులమ్మ, సత్యవతి, వీరబాబు, జ్యోతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి


ఏలేశ్వరం ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న ప్రత్యేకాధికారి త్రినాథస్వామి

ఏలేశ్వరం: ఎరువులు, పురుగు మందుల అమ్మకాలపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయశాఖ ప్రత్యేక తనిఖీ అధికారి, శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ త్రినాథస్వామి సూచించారు. మండలంలోని ఏలేశ్వరం, లింగంపర్తి గ్రామాల్లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు, ఎరువులు అమ్మకాలపై సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎరువుల, పురుగు మందుల విక్రయాలకు సంబంధించి రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని దుకాణాదారులకు సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాకు సక్రమంగా ఉండాలన్నారు. అనంతరం దుకాణాల్లో స్టాకులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారి సతీష్‌కుమార్, పెదపూడి ఏఓ మణిదీప్, మండల ఏఓ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని వ్యవసాయశాఖ శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ త్రినాథస్వామి సూచించారు. మండలంలోని ఒమ్మంగిలో ఎరువులు, పురుగు మందుల షాపులను సోమవారం ఆయన తనిఖీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని ఉత్తరకంచి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో జగ్గంపేట ఈఈ రత్నాలరావు సోమవారం తెలిపారు. మండలంలోని ఉత్తరకంచి, చిన్నశంకర్లపూడి, పెద శంకర్లపూడి, శరభవరం, గజ్జనపూడి, యూజేపూరం, పోతులూరు, వాకపల్లి, పెద్దిపాలెం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.


వి.కొత్తూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీటీసీ సూర్యమణి, నాయకులు


జగ్గంపేటలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటిబాబు


లింగంపర్తిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జనం మదిలో రాజన్న పదిలం

సంక్షేమ సారథి, పేదల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రదాత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయి. అయా గ్రామాల్లోని మహానేత విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

- వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు
- మహానేతకు నివాళులర్పించిన నాయకులు
- గ్రామాల్లో సేవా కార్యక్రమాలు


తుని శ్రీరామా సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా


జగ్గంపేటలో కేక్ కట్ చేసిన మాజీ మంత్రి తోట నరసింహం

తుని: ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగు జాడల్లో నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాడిశెట్టి రాజా పిలుపునిచ్చారు. తుని శ్రీరామా సెంటర్లో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుని నియోజకవర్గం పరిధిలోని కోటనందూరు, తుని, తొండంగి మండలాలతో పాటు పట్టణానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమం అందిస్తారన్న నమ్మకంతో ప్రజలు కూటమికి ఓట్లు వేసి గెలిపించారన్నారు. అధికారం ఉంది కదా అని కూటమి నేతలు ఏది పడితే అది చేస్తామనుకుంటే కుదరదన్నారు. ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల కోసం వినియోగించాలని కోరారు. ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు విధిగా పాల్గొనాలని సూచించారు. వైఎస్సార్ సీపీలో పదవులు పొందిన కొందరు నాయకులు టీడీపీలో చేరడం కన్నతల్లిలాంటి పార్టీకి వెన్ను పోటు పొడవడమే అవుతుందని వైఎస్సార్ సీపీ నేత యనమల కృష్ణుడు అన్నారు. అధికారంలో లేని సమయంలోనే కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా నాయకత్వంలో పని చేసి ప్రజల పక్షాన నిలవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి, లోవ దేవస్థానం మాజీ చైర్మన్ లాలం బాబ్జి, పెరికి కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం గంగా భవానీ, సీనియర్ నాయకుడు అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, రేలంగి రమణాగౌడ్, ఏలూరి బాలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: నియోజకవర్గవ్యాప్తంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో మహానేత వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఏలేశ్వరంలో వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని లింగంపర్తి, జె.అన్నవరం, యర్రవరం, సి.రాయవరం, తదితర గ్రామాల్లోనూ వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వైఎస్సార్ పాలన స్వర్ణయుగం

జగ్గంపేట: అభివృద్ధి ప్రదాత, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన స్వర్ణయుగమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం అన్నారు. జగ్గంపేటలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆయన బాటలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అనంతరం తోట నరసింహం తనయుడు రాంజీ స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు అత్తులూరి సాయిబాబు, గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, రావుల గణేష్ రాజా, తులా రాము, కరుటూరి వీర్రాజు, కాపారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: గ్రామంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, పార్టీ నాయకులు సుంకర వీరబాబు దంపతుల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు తినిపించారు. అలాగే ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు తోట రాంజీ, నాయకులు దాసరి చినబాబు, వరసాల ప్రసాద్, పాటి రాంబాబు, గుల్లా ఏడుకొండలు, సుంకర వెంకటరమణ, నరాలశెట్టి సర్యయ్య, ఉంగరాల ఆవిష్ణు, సుమంగళి, ఇజ్జిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: సంక్షేమ సారథి, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరిగాయి. పాలెం, బూరుగుపూడి గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు తోట నరసింహం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. రాష్ట్రానికి వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు తోట రాంజీ, పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, తోట అయ్యన్న, పాఠంశెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: స్థానిక గ్రామ సచివాలయం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సింద్రపు భాస్కరరావు, పిల్లా చిన్నా, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు, పార్టీ నాయకులు శేరు కృష్ణ, గుడాల వెంకటరత్నం, గొల్ల శేఖర్, దళే చిట్టిబాబు, మేడిబోయిన చంద్రశేఖర్, జువ్వల బాబులు, దాడిశెట్టి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: ఒమ్మంగిలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండలాధ్యక్షుడు రామిశెట్టి రామకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు.

గండేపల్లి: మండలంలోని మురారి, గండేపల్లి, ఎన్టీ రాజాపురం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ యువ నాయకుడు తోట రాంజీ, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఎంపీపీ చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, గ్రామ సర్పంచ్ రుత్తల లలిత, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: స్థానిక మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకుడు వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సీట్లు పంచారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, రౌతులపూడి ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కరబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, సర్పంచులు సర్నం శ్రీను, వడ్లమ సత్యనారాయణ, నాయకులు, పి.జయబాబు, వాసిరెడ్డి శివప్రసాద్, పారేపల్లి శ్రీరామకృష్ణ పాల్గొన్నారు.

కోటనందూరు: కాకరాపల్లిలో వైఎస్సార్ భారీ విగ్రహానికి ఎంపీపీ లగుడు శ్రీనివాసు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, పార్టీ మండల కన్వీనరు చింతకాయల చినబాబు, నాయకులు లంక ప్రసాద్, దొగ్గా దారమల్లేశ్వరరావు, కుంచే అచ్చిరాజు, బొత్స సత్తిబాబు, లెక్కల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార రాజా, ఉపసర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, ఎంపీటీసీ దడాల సతీష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కొండపల్లి అప్పారావు, బలువు రాంబాబు, ఆశిన శ్రీనివాస్, తాటిపాక కృష్ణ, అర్లి సూరిబాబు, ఈగల రాఘవ, బందారు అర్జునరావు, రాయుడు రాజు, ఈరంకి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరం: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేమని ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొమ్మిడి చిట్టిబాబు, బొమ్మిడి లిల్లియ్య, పర్వత రామకృష్ణ, అచంట వెంకటేశ్వరరావు, రేలంగి సూరిబాబు, అడపా దొంగబాబు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చంటిబాబు

జగ్గంపేట: జగ్గంపేటలో వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో పార్టీ నేతలు, అభిమానులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ వైఎస్సార్ పాలనను ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బందారు రాజా, రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అప్పారావు కాపు పాల్గొన్నారు. అలాగే జగ్గంపేట జెడ్పీటీసీ సభ్యురాలు ఒమ్మి బిందు మాధవి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తొండంగి: స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గాబు రాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివకోటి ప్రకాష్, సొసైటీ కమిటీ ప్రెసిడెంట్ పెదిరెడ్ల సురేష్, మురాలశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. పెరుమాళ్లపురం మెయిన్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ బద్ది నూకరాజు, అంబుజాలపు సత్యనారాయణ, జిల్లా యూత్ కార్యదర్శి కాలిన గంగాధర్, యాదాల శ్రీను ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. బెండపూడిలో పార్టీ నాయకులు మద్దుకూరి వీరవెంకటసత్యనారాయణచౌదరి(పెద్దబ్బు), ఆరుమిల్లి ఏసుబాబుచౌదరి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.


అన్నవరంలో కేక్ కట్ చేసిన పార్టీ నాయకులు


తొండంగిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, అభిమానులు


కాకరాపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రౌతులపూడిలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


ప్రత్తిపాడు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రాజరాజేశ్వరి, నాయకులు


గోకవరంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న తోట నరసింహం


శంఖవరంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజబాబు, నాయకులు


గండేపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తోట రాంజీ, ఎంపీపీ తదితరులు

అభివృద్ధి ప్రదాత వైఎస్సార్

తుని రూరల్: అభివృద్ధి ప్రదాత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ సభ్యురాలు పోతల సూర్యమణి అన్నారు. వి.కొత్తూరులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంగల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తేటగుంట, హంసవరం, డి.పోలవరం, కేఓ.మల్లవరం, ఎన్.సూరవరం, టి.తిమ్మాపురం, ఎస్.అన్నవరం, కొత్త సూరవరం తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం గంగాభవాని, నాయకులు పోతల రమణ, చోద్రాజు రాంబాబురాజు, చిటికెల వరహాలబాబు, గంటా చక్రరావు, సర్పంచులు రాయి మేరీఅవినాష్, అత్తి నాగరాజు, కుర్ర విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు


రౌతులపూడిలో వాహనాలను తనిఖీ చేస్తున్న కత్తిపూడి ఎంవీఐ శ్రీనివాసరావు

రౌతులపూడి: వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కత్తిపూడి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని ప్రధాన రహదారుల్లో సోమవారం ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేని, నిబంధనలు పాటించని ఆరు వాహనాలపై కేసులు నమోదు చేసి సుమారు రూ.40 వేల జరిమానా విధించినట్టు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రవాణా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేసిన విద్యార్థులతో అక్షరగ్రూపు సభ్యులు

కోటనందూరు: స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షర గ్రూపు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పుస్తకాలు పంపిణీ చేశారు. సంస్థ సమకూర్చిన రూ.15 వేల విలువ చేసే నోట్, కాపీరైటింగ్ పుస్తకాలను 70 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. పేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా అక్షర గ్రూపు స్వచ్ఛంద పని చేస్తోందని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో గూపు సభ్యులు నంబారు కిరణ్‌కుమార్, ముత్యాల విజయ్‌కుమార్, వెలగా సుధాకర్, ఉప్పాడ నాగిరెడ్డి, ఉపాధ్యాయులు దాడి శివ, దాడి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

శంఖవరం: మండలంలోని నెల్లిపూడిలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. ప్రత్తిపాడు సీఐ శేఖర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లిపూడిలో పేకాడుతున్నారనే సమాచారం మేరకు సీఐ తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో 13 మందిపై కేసు నమోదు చేశారు. వారి నుంచి రూ.105000 నగదుతో పాటు సెల్‌ఫోన్లు, 11 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీఐ వెంట ఎస్సై వెంకటేశ్వరరావు ఉన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి


అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలపై చర్చిస్తున్న యూనియన్ నాయకులు

తుని: అంగన్‌వాడీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం వేతనాలను పెంచాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు వై.ధనలక్ష్మి కోరారు. స్థానిక కొండవారిపేట అంబేడ్కర్ కమ్యూనిటీ భవనంలో సోమవారం ప్రాజెక్టు కమిటీ సమావేశం ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం తాము మళ్లీ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల వేతనాలు, గ్రాట్యుటీ ఇస్తామని చెప్పి కాలయాపన చేస్తోందన్నారు. దీనిలో భాగంగా బుధవారం తుని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు హాజరు కావాలని ఆమె కోరారు. కార్యదర్శి మేరీ సమాధానం, కోశాధికారి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రంలో భక్తుల కోలాహలం

సామర్లకోట: ఆషాఢ మాసం తొలి సోమవారం కావడంతో స్థానిక పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. స్వామి వారికి ప్రీతైన రోజు కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ఆలయానికి తరలివచ్చి, స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. తెల్లవారుజామున స్వామి వారికి పిఠాపురం మహారాజా గోత్రనామాలతో తొలి పూజ, తొలి అభిషేకాలను నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలోని ధ్వజ స్తంభం వద్ద శివలింగానికి పాలతోను, ఆలయ పుష్కరిణిలో నీటితో స్వయంగా అభిషేకాలు చేశారు. మూలవిరాట్, ఉప ఆలయాల్లోని స్వామి వారు, అమ్మవార్లకు ఈఓ భళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు ప్రత్యేక పూజలు చేశారు.